క్లుప్తంగా

అసెంబ్లీ సభా హక్కుల కమిటీ సభ్యుడిగా కొఠారు నియామకంపై హర్షం


ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

దెందులూరు: రాష్ట్ర అసెంబ్లీ సభా హక్కుల కమిటీ సభ్యుడిగా ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి నియమితులవడంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నియామకంపై జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ ప్రసాద్, వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి జానంపేట బాబు, జెడ్పీ వైస్ చైర్మన్ పీ. విజయ్‌బాబు, దెందులూరు, ఏలూరు జెడ్పీటీసీలు, నిట్టా లీలానవకాంతం గంగరాజు, మండలి సరస్వతి కొండలరావు, ఎంపీపీలు బొమ్మనబోయిన సుమలత, తాతా రమ్యకుమార్, బత్తుల రత్నకుమారి, పెన్మెత్స శ్రీనివాసరాజు, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు పశ్యం ప్రసాద్, ప్రభాకరరావు, ఎం సూర్యనారాయణ, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు తేరా ఆనంద్, కాపు సంఘం దెందులూరు నియోజకవర్గ అధ్యక్షుడు పోకల రాంబాబు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి అధిరోహించి నియోజకవర్గంతో పాటు రాష్ట్ర స్థాయిలో సేవలందించాలని ఆకాంక్షించారు.

స్టాప్ బోర్డుల అందజేత



కైకరం సెంటర్లో స్టాప్ బోర్డులు అందజేస్తున్న వైసీపీ నాయకుడు యెలిశెట్టి శ్రీనివాస్

ఉంగుటూరు: మదర్ థెరిస్సా చికిత్స కేంద్రం తరపున వాహన వేగ నియంత్రణ నాలుగు బోర్డులను మంగళవారం అందజేశారు. చేబ్రోలు పోలీసులు ద్వారా వీటిని కైకరం సెంటర్లో ఉపయోగించనున్నారు. చికిత్స కేంద్రం నిర్వాహకులు వైసీపీ నాయకుడు ఎలిశెట్టి శ్రీనివాసరావు, శ్రీదేవి, స్థానిక నాయకుల ద్వారా వాటిని అందజేశారు. వైసీపీ పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాలగోపి, సొసైటీ అధ్యక్షుడు పాపారావు బాబ్జి, ఎంపీటీసీ వెంకన్న బాబు, నాయకులు కొరిపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ప్రమాదాల నివారణకు స్టాప్ బోర్డులు అందజేసిన ఎలిశెట్టి శ్రీనివాసరావు దంపతులను నాయకులు అభినందించారు.

విద్యాభివృద్ధికి అధిక నిధుల కేటాయింపు

దెందులూరు: దెందులూరులోని ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఎంఈవో-1 ఏవీఎస్వీ ప్రసాద్ తనిఖీ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్య, రిజిస్టర్లు, మధ్యాహ్న భోజనం, తరగతి గదులు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యాలను తనిఖీ చేశారు. విద్యార్థులను, ఉపాధ్యాయులను వేర్వేరుగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఏవీఎస్వీ ప్రసాద్ మాట్లాడుతూ విద్యాభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం కోసం సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అధిక నిధులు వెచ్చిస్తున్నారని, ఈ అవకాశాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గోల్డెన్ జూబ్లీ నిర్వహించాలని నిర్ణయం

ఉంగుటూరు: నారాయణపురం అరవిందశత జయంతి డిగ్రీ కళాశాల 50 సంవత్సరాలు అయిన సందర్భంగా ఆగస్టు 12, 13 తేదీల్లో గోల్డెన్‌జూబ్లీ నిర్వహించేందుకు పూర్వ విద్యార్థుల సంఘం నిర్ణయించింది. మంగళవారం కళాశాల ప్రాంగణంలో సంఘం అధ్యక్షుడు ఈపూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల సంఘం సమావేశం నిర్వహించి పలు అంశాలు చర్చించారు. సంఘం కార్యదర్శి బొమ్మిడి అప్పారావు, ఉపాధ్యక్షుడు సాగిరాజు జానికిరామరాజు, జాయింటు సెక్రటరీ గుణ్ణం బుల్లబ్బాయి, సభ్యులు పాతూరి సత్యనారాయణ, డి. విజయకుమార్, కోనాశ్రీనివాసరావు, యెలిశెట్టి పాపారావు బాబ్జి, ప్రిన్సిపాల్ విశ్వేశ్వరరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈనెల 21న నిర్వహించే జాబ్ మేళా కరపత్రాలను ఆవిష్కరించారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు సాధనకు కృషి చేయాలి

భీమడోలు: జాతీయస్థాయిలో భీమడోలుకు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు సాధనకు సిద్ధం కావాలని జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్ అన్నారు. భీమడోలులోని చెత్త నుంచి సంపద కేంద్రం వద్ద మంగళవారం మండలస్థాయిలో గ్రామ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లకు స్వచ్ఛ సర్వేక్షణ 2022-23 కార్యక్రమంపై అవగాహన సదస్సును నిర్వహించారు. సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా డీపీవో హాజరయ్యారు. జాతీయస్థాయిలో ఏలూరు జిల్లా నుంచి భీమడోలు, దొరమామిడి గ్రామాలను కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ నామినేట్ చేసారని, ఆ అవార్డు సాధనలో మనమంతా భాగస్వామ్యులు కావాలని కోరారు. దేశంలో 29 రాష్ట్రాలు, 9 కేంద్ర పాలిత ప్రాంతాలు ఉన్నాయని, జిల్లాలోని 547 గ్రామ పంచాయతీలుండగా వాటిన్నింటిలో భీమడోలు, దొరమామిడి గ్రామాలు నామినేట్ చేయడం శుభపరిణామన్నారు. భీమడోలును తాను దత్తత తీసుకున్నానని తెలిపారు. ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి, ఈవోఆర్‌డీ ముత్తయ్య, గ్రామ కార్యనిర్వాహణాధికారి ఎస్.ఠాగూర్, డీపీఎం సత్యపులి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష.. పేదలకు వరం

- నియోజకవర్గంలో 35,707 ధ్రువీకరణ పత్రాలు అందజేత
- ఉచిత సేవలపై హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు


శ్రీరామవరంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, జెడ్పీచైర్‌పర్సన్ గంటాపద్మశ్రీ (ఫైల్)

దెందులూరు: గ్రామగ్రామాన ప్రతి ఇంటిలోనూ ఏ ఒక్కరికీ సమస్య ఉండకూడదు. సమస్యల పరిష్కారానికి ప్రజలు తరుచూ ప్రభుత్వ కార్యాలయాలకు వ్యయప్రయాలతో వెళ్లాల్సిన అవసరం లేకుండా చేయాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం పేద ప్రజలందరికీ రక్షగా మారింది. వలంటీర్లు, ముందుగానే తమకు కేటాయించిన క్లస్టర్ల ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకుని ఆ సమస్యకు సంబంధించి ధ్రువీకరణ పత్రం (పాతవి) తీసుకుంటున్నారు. 11 రకాల సేవలను ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తోంది. ఉచితంగా 11 రకాల సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లక్కరలేకుండా సచివాలయ ఉద్యోగులు, అధికారులు ప్రజల వద్దకే వచ్చి ఈ సేవలందించడం జగనన్న సురక్ష కార్యక్రమం ప్రధాన లక్ష్యం. సచివాలయాలకు వచ్చి సచివాలయ ఉద్యోగులకు సమాచారం ఇచ్చి ఆన్‌లైన్ చేయిస్తున్నారు. షెడ్యూల్ ప్రకారం నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అన్ని శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు సమావేశంలో ఉంటున్నారు. గ్రామంలోని ప్రజలు జగనన్న సురక్ష కార్యక్రమానికి వచ్చి అప్పటికే సమస్యలు వలంటీర్లకు చెబితే అక్కడికక్కడే దరఖాస్తులు పూర్తి చేసి ధ్రువీకరణపత్రాలు మంజూరయ్యేలా కృషి చేస్తున్నారు. ఒకవేళ చెప్పకపోతే కార్యక్రమంలో నమోదు చేయించుకుని రెండు, మూడు రోజుల్లో కావాల్సిన ధ్రువీకరణ పత్రాలను దరఖాస్తుదారులకు అందజేస్తున్నారు. గతంలో అవసరమైన ధ్రువపత్రాలు పొందేందుకు అధికారుల కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరేగేవారమని పలువురు అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించిన నాటి నుంచి నేటి వరకు దెందులూరు నియోజకవర్గంలో 35,707 ధ్రువీకరణ పత్రాలు లబ్ధిదారులకు అధికారులు అందజేశారు.

దెందులూరు నియోజకవర్గంలో జగనన్న సురక్ష కార్యక్రమం ఫలితాలు

మండలం	సచివాలయాలు	అందించిన ధ్రువీకరణ పత్రాలు
దెందులూరు	13	6,731
ఏలూరు రూరల్	08	6,843
పెదపాడు	13	6,626
పెదవేగి	16	15,507

చిత్తశుద్ధితో ప్రజా సమస్యల పరిష్కారం

జగనన్న సురక్ష కార్యక్రమం పేద ప్రజలందరికీ వరంగా మారింది. గత ప్రభుత్వంలో ప్రజలందరికీ ఇలాంటి సేవలు ఎన్నడూ అందలేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాలనను ప్రజల ముంగిట తీసుకువచ్చారు. జవాబుదారీతనంతో చిత్తశుద్ధితో ప్రతి ఒక్కరి సమస్యలపై సకాలంలో స్పందించి ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటకే వెళ్లి అందిస్తున్నాం.

– కొఠారు అబ్బయ్యచౌదరి, ఎమ్మెల్యే, దెందులూరు

గతంలో కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది



ఏ సర్టిఫికెట్ కావాలన్నా గతంలో కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఒకరోజు పని మానుకుని కార్యాలయాలకు వెళ్లివచ్చే సమయం, కార్యాలయాల్లో ఉండే సమయం కలిపి ఒక రోజు గడిచిపోయింది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. అధికారులే గ్రామానికి వచ్చి ఒక రోజంతా ఉండి వెళ్తున్నారు. ఇలాంటి సేవలు అందాలి, ఈ ప్రభుత్వమే ఉండాలి.

– కొత్తపల్లి చుక్కమ్మ, లబ్ధిదారురాలు, పెరుగ్గూడెం

ఉచితంగా ధ్రువీకరణ పత్రాలు



పేదలందరూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటారు. అడగకుండానే అందరి ఇళ్లల్లో సమస్యలు తెలుసుకుని ఏ ఇబ్బందులు పడకుండా అధికారులను గ్రామాలకు పంపిస్తున్నారు. ఆలస్యం లేకుండా సమస్యలు పరిష్కరించి 11 రకాల ధ్రువీకరణ ఉచితంగా పత్రాలు అందిస్తున్నారు.

– అందే జయమ్మ, లబ్ధిదారురాలు, మేధినరావుపాలెం

సంతోషంగా ఉంది



వలంటీర్ సేవల్లో భాగంగా జగనన్న సురక్ష కార్యక్రమంలో మా వంతు భాగస్వామ్యం ఉండటం సంతోషంగా ఉంది. పెన్షన్ మాదిరిగానే 11 రకాల సర్టిఫికెట్ల కోసం ప్రజలు కార్యాలయాలకు వెళ్లకుండా అందించేలా ముఖ్యమంత్రి చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సేవలందించడం నాకు గర్వకారణంగా ఉంది. ప్రజలంతా ఈ విధానాన్ని స్వాగతిస్తున్నారు.

– కాలిదాసు, దావీదు, వలంటీర్, దెందులూరు

దోమతోనే వ్యాధుల వ్యాప్తి


కొత్తపల్లిలో వృద్ధురాలికి రక్తపరీక్ష చేస్తున్న వైద్యసిబ్బంది

గణపవరం: అన్ని వ్యాధులకు మూలం దోమలేనని, దోమల నివారణతో వ్యాధులకు దూరంగా, ఆరోగ్యవంతమైన జీవనం సాగించవచ్చునని తాడేపల్లిగూడెం డివిజన్ మలేరియా అధికారి వైవీ లక్ష్మణరావు అన్నారు. బుధవారం ఆయన వైద్యసిబ్బందితో కలిసి గణపవరం మండలం కొత్తపల్లి, గణపవరంలో ఫీవర్ సర్వే నిర్వహించారు. దోమల వ్యాప్తి, నివారణ, దోమల నుంచి రక్షణ తదితర అంశాలపై ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు అవగాహన కల్పించారు. సీహెచ్‌వో జాలాదివిల్సన్, ఆరోగ్య సహాయకుడు యోహాన్ పాల్గొన్నారు.

డెంగీ వ్యాధికి దూరంగా ఉండండి

వర్షాలు కురుస్తున్న సమయంలో వ్యాధులు విజృంభించే అవకాశం ఉందని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని గణపవరం పీహెచ్‌సీ వైద్యాధికారి సంతోష్‌నాయుడు అన్నారు. మంగళవారం గణపవరం-3 సచివాలయంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 200 మందికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు.

జ్వరాలపై అవగాహన ర్యాలీ

దెందులూరు: డెంగీ జ్వరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని గోపన్నపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రోజా, మలేరియా అధికారి జే.గోవిందరావు అన్నారు. మంగళవారం గోపన్నపాలెంలో సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్, డాక్టర్ రోజా ఆధ్వర్యంలో డెంగీ జ్వరాలపై ఉన్నత పాఠశాలలో అవగాహన సమావేశం నిర్వహించారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం డాక్టర్ ఎం.మనోహర్, ఎంపీహెచ్‌ఈఓ నాగరాజు, కేతా సత్యనారాయణ, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, పీహెచ్‌ఎన్ నాగేశ్వరమ్మ, హెల్త్ అసిస్టెంట్లు శ్రీనివాసరావు, రమేష్, ఏఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలున్నారు.

ఆపత్కాల సమయంలో ప్రజలకు అండగా వలంటీర్లు

- కరోనా, వరదల సమయంలో విశేష సేవలు
- సొంత ఖర్చులతో నిత్యావసర సరుకుల పంపిణీ



భీమడోలు: కరోనా మహమ్మారి ఉధృతంగా ఉన్న రోజుల్లో మనిషికి మనిషి దూరం పాటించాల్సిన విపత్కర వేళలివి. ఇలాంటి భయానక రోజుల్లో ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం గడిపారు. ఈ తరుణంలో రాష్ట్రస్థాయిలో గుండుగొలనులో తొలి కరోనా కేసు నమోదైంది. ఆ కుటుంబ సభ్యులకు పరీక్షలు చేయగా కేసులు నమోదయ్యాయి. వారిని ఏలూరు ఆశ్రం ఆసుపత్రికి తరలించింది. దీనితో జిల్లా యంత్రాంగమంతా గ్రామంలో రెడ్ జోన్ పెట్టి ఇతర గ్రామాలకు రాకపోకలు బంద్ చేసారు. దీనితో ఎవరూ ఇళ్ల నుంచి బయటకు వచ్చే పరిస్థితుల్లేవు. అత్యవసర పరిస్థితుల్లో మాస్కులు ధరించి రావాల్సి వచ్చేది. పనులు లేవు, రెక్కాడితే గాని డొక్కాడని పేద కుటుంబాలకు ఏదైనా చేయాలన్న తపన వలంటీర్లను కదలించింది. ఈ తరుణంలో 2020 ఏప్రిల్‌లో వలంటీర్లు ప్రభుత్వ కార్యక్రమాలను చేపడుతున్నారు. గ్రామంలోని ఇద్దరు మహిళా వలంటీర్లు కడిమే ఆనందకుమారి, సోనియాతో పాటు స్నేహితులు రాజేష్, సునీల్ సహకారంతో ప్రజలకు మేలు చేయాలని సంకల్పించారు. వారి సొంత ఖర్చులు రూ.16 వేలతో గ్రామంలోని ఎస్సీ కాలనీ ఏరియాలోని 330 కుటుంబాలకు ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఒక్కొక్క కుటుంబానికి రూ.500 విలువ చేసే నిత్యావసరాలు, కిరాణా సరుకులను ప్యాక్ చేసి ఇంటింటికీ అందించి తమ మానవత్వాన్ని చాటారు. కరోనా బాధితుల ఇళ్లకు వెళ్లి సేవలందించారు. దీనితో పాటు ప్రభుత్వం అందించే రేషన్ సరుకులు, పింఛన్ నగదును ఇంటింటికీ వెళ్లి అందించారు. దీనితో అప్పట్లో వారి తెగువను చూసిన వారంతా వలంటీర్ల సేవలను కొనియాడారు. ఫీవర్ సర్వేలోను వైద్య ఆరోగ్య సిబ్బందికి సహాయ సహకారాలను అందించారు. విశేష సేవలందించిన వలంటీర్లపై ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేయడాన్ని ప్రజలంతా ఖండిస్తున్నారు.


గుండుగొలనులో నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న వలంటీర్ కడిమే ఆనందకుమారి(ఫైల్)


వృద్ధురాలికి నిత్యావసరాలను అందిస్తున్న వలంటీర్ సోనియా(ఫైల్)

వలంటీర్లకు ఎంఆర్‌పీఎస్ సంపూర్ణ మద్దతు



దెందులూరు: వలంటీర్లు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఆదర్శనీయమైన సేవలందిస్తున్నారు. ఇంటింటా కుటుంబ సభ్యుల వలే సాధారణ సమయంతో పాటు కరోనా సమయంలోనూ సేవలందించిన వలంటీర్లకు ఎంఆర్‌పీఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. సేవలందించే వలంటీర్లను విమర్శించడం సరికాదు.

– తనగాల శేఖర్, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు

సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సుపరిపాలన


భీమడోలులో నూతన సచివాలయం భవనం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

భీమడోలు: గ్రామాల్లో అడుగడుగునా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన చేస్తున్నారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. భీమడోలులో రూ.40లక్షలతో నూతనంగా నిర్మించిన సచివాలయం-3, రూ.18లక్షలతో నిర్మించిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాలను మంగళవారం ఆయన ప్రారంభించారు. తొలుతకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు మాట్లాడుతూ పేదలందరికీ మేలు జరగాలన్నదే లక్ష్యంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఒక్కరికీ నాణ్యమైన సేవలను అందిస్తున్నారన్నారు. సుపరిపాలన అందించడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. భీమడోలులో మూడు సచివాలయాలకు రూ.1.20 కోట్లు, మూడు ఆర్‌బీకేలకు రూ.66 లక్షలు, రెండు వెల్‌నెస్ కేంద్రాలకు రూ.36 లక్షలతో నిర్మించామన్నారు. సుమారు రూ.2.20కోట్లతో సచివాలయ వ్యవస్థలో నూతన భవనాలు నిర్మించామన్నారు. అనంతరం ఎంపీపీ కనుమాల రామయ్య, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, మండల సాగు సలహా మండలి చైర్మన్ పసుపులేటి సత్యనారాయణ, మండల వైసీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి ఎం.జాన్సన్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, పోలసానిపల్లి, పూళ్ల సర్పంచులు షేక్ రహీమాబేగం హసీనా, దాయం సుజాత ప్రసాద్, సచివాలయాల మండల కన్వీనర్ మద్దుల రాజా, గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దాల అప్పారావు, ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి, డెప్యూటీ తహసిల్దార్ షంషాద్దీన్, గ్రామ నిర్వాహణాధికారి ఎస్.ఠాగూర్ పీఆర్ ఏఈ డి.సత్యనారాయణ, డైరెక్టర్ సవలం నాని, నాయకులు రామిశెట్టి శ్రీను, అన్నేపురెడ్డి నాగు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార వేదిక జగనన్న సురక్ష


కేశవరంలో కౌలురైతు గుర్తింపుకార్డు అందజేస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

గణపవరం: ప్రజల సమస్యలు తెలుసుకుని అప్పటికప్పుడు, అక్కడి కక్కడే పరిష్కరించడానికి జగనన్న సురక్ష నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమం ప్రజలంతా వినియోగించుకోవాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. మంగళవారం గణపవరం మండలం కేశవరంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు, నాణ్యమైన సేవలు ఉచితంగా అందుతాయని వాసుబాబు అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హత ఉండి రాకపోతే వారందరికీ న్యాయం చేయడానికి ఈకార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. సంక్షేమ పథకాలకు మిగిలిపోయిన అర్హులను గుర్తించడమే ఈకార్యక్రమం ఉద్దేశ్యమన్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగవలసిన అవసరం లేకుండా 11 రకాల ప్రధాన ధ్రువపత్రాలను ఈకార్యక్రమంలో ఉచితంగా అందజేస్తున్నామన్నారు. ప్రజల సంక్షేమంకోసం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ వినియోగించుకుని, తమ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. పలువురికి వివిధ రకాల సర్టిఫికెట్లు అందజేశారు. కౌలు రైతులకు కౌలురైతు గుర్తింపుకార్డులను అందజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మిడతాని కామేశ్వరి ఎంపీటీసీ సభ్యులు వేగేశ్న విజయదుర్గానందిని మండల ప్రత్యేకాధికారి, తహశీల్దార్ పమ్మి లక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు దండు మురళీ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటా సంక్షేమ కాంతులు.. సీఎం జగన్‌తోనే సాధ్యం

భీమడోలు: పేదలందరి కుటుంబాల్లో సంక్షేమ కాంతులను అందించాలన్న సంకల్పంతోనే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలనను అందిస్తున్నారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. గుండుగొలను-1 వద్ద మంగళవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఉప సర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వాసుబాబు మాట్లాడుతూ గ్రామంలో సుమారు రూ.50కోట్లతో అభివృద్ధి పనులు పూర్తయ్యాయని అన్నారు. గ్రామంలోని వెయ్యి మందికి ఇళ్ల స్థలాలు, సబ్‌స్టేషన్, వంతెన నిర్మాణం, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు, రోడ్లు తదితర వంటి అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. అనంతరం 390 ధ్రువీకరణ పత్రాలు అందించి, మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కనమాల రామయ్య, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, దేవస్థానం బోర్డు మాజీ డైరెక్టర్ చిలువూరి సత్యనారాయణరాజు, మండల వైసీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, ఎంపీటీసీ నత్తా నాగిని, నాగనబోయిన వెంకటేశ్వరమ్మ, మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షురాలు పాము సునీతామాన్‌సింగ్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ జహీర్, వార్డు సభ్యులు గొటికల మురళీ, నల్లశంకర్, నాయకులు నల్ల శ్రీనివాసరావు, డోకల సుబ్రహ్మణ్యం, బొమ్మిలి శ్రీను, ఏఎంసీ డైరెక్టర్ పందుల మణెమ్మ, ఎంపీడీవో సీహెచ్ పద్మావతి, తహసీల్దార్ ఎం.ఇందిరాగాంధీ, ఏపీఎం సీహెచ్ సురేష్, ఏపీవో కె.పద్మ, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సమస్యలు పరిష్కారం

దెందులూరు: జగనన్న సురక్షతో ప్రజల సమస్యలు పరిష్కారమవుతున్నాయని వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీ సభ్యులు యలమర్తి రామకృష్ణ, సీతంపేట సొసైటీ చైర్మన్ నల్లూరి వెంకట్రామయ్య (బాబి) అన్నారు. మంగళవారం పెరుగ్గూడెం సచివాలయంలో సర్పంచ్ యలమర్తి రేవతి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి ఎస్ఎస్ కృపావరం, ఎంపీడీఓ ఏబీపీపీ లక్ష్మి, ఏఈపీఆర్ చౌదరి, ప్రత్యేకాధికారి కృపావరం, ఎంపీటీసీ యలమర్తి బాపూజీ, సొసైటీ చైర్మన్ నల్లూరి వెంకట్రామయ్య (బాబి) సచివాలయ ఆవరణలో మొక్కలు నాటారు. 502 ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.

జగనన్న సురక్షను సద్వినియోగించుకోవాలి

పెదపాడు: జగనన్న సురక్ష పథకంలో అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని దెందులూరు ఏఎంసీ అధ్యక్షుడు అప్పన కనక దుర్గాప్రసాద్ తెలిపారు. పెదపాడు మండలంలోని ఏపూరులో జగనన్న సురక్ష శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏఎంసీ అధ్యక్షుడు ప్రసాద్ పాల్గొన్నారు. దరఖాస్తుదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు ఆళ్ల సతీష్‌చౌదరి, పెదపాడు మండల ఎంపీపీ బత్తుల రత్నకుమారి, సర్పంచ్ చోడగిరి రామకృష్ణ, ఎంపీటీసీ బెజవాడ శిరీషా, నాగమల్లేశ్వరరావు బెజవాడ శేఖర్, బెజవాడ సత్యనారాయణ, ఎంపీడీవో ఎస్ నిర్మలజ్యోతి, తహసీల్దార్ జీ విజయకుమార్ రాజు ఏఓ వానపల్లి ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.


పెరుగ్గూడెంలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ప్రత్యేకాధికారి కృపావరం, వైఎస్సార్ సీపీ నాయకులు


ఏపూరులో మహిళకు ధ్రువీకరణ పత్రాలను అందిస్తున్న ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్

విద్యా లక్ష్యాల సాధనకు కృషి


కేశవరం ప్రాథమిక పాఠశాల తనిఖీ చేస్తున్న ఎంఈవో పుచ్చల శేషు

గణపవరం: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా లక్ష్యాల సాధనకు ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో కృషి చేయాలని గణపవరం ఎంఈవో-1 పుచ్చల శేషు అన్నారు. మంగళవారం గణపవరం మండలం కేశవరం ప్రాథమిక పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల ప్రవేశాలు, ప్రభుత్వ పథకాల అమలుతీరు, మధ్యాహ్న భోజనం, జేవీకే కిట్ల పంపిణీ తదితర విషయాలపై ఆయన ఆరా తీశారు. వివిధ రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం రెండో సెమిస్టర్ పాఠ్య పుస్తకాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఆగస్టు 1వ తేదీ నుంచి జరుగనున్న ఎఫ్‌ఏ-1 పరీక్షలకు విద్యార్థులను పూర్తిస్థాయిలో సన్నద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. హెచ్‌ఎం ఎం.సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.